గోలకొండ పత్రిక

107547

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైదరాబాదు-దక్కన్. | REGISTERED No. M. 2135

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర పుష్య శు॥ ౧౫ శనివారము (౭ జనవరి ౧౯౨౮) } సంచిక ౭౭

స్త్రీ స్వాతంత్ర్యము.

(పెదసింగు వెంకటనారాయణగారు)

దేశమున అన్ని యుద్యమములతో స్త్రీ స్వాతంత్ర్యము అను విషయముగూడ నాయకుల చర్చనీయాంశములలో నొకటియైనది. దీని చెప్పుటనుండి ప్రారంభించి యెచ్చట ముగింపవలయునా అని యోజించువారికి అంతు దొరకుట లేదు. ఈ స్త్రీ స్వాతంత్ర్యము మన హిందూదేశమున యెప్పుడును లేదా? యెంతవరకుండెడిది? ఉన్నది గౌరవప్రదముగ నుండియుండలేదా అను విషయమొకటి. ఇక రెండవది మనకు విదేశ సంపర్కము పూర్తిగ కలిగినపిదప పూర్వమున్నది యెంతవరకు వెగటుగ దోచినది దాని సంస్కరణ యెట్లు పొసగింపవలయును? ఎంతటితో అది యుంచిన మనకు మన దేశమునకు గౌరవ శూన్యత గలుగనేరదు అను రెండు విషయములు చూడవలసి యున్నది.

పురాణములలోగల వివిధ విషయములమాట యెట్లున్నను మనము పూర్వము స్త్రీలుండిరి. గౌరవమునకే సంపాదనపాత్ర గడపుకొనిరి సీత దమయంతి, చంద్రమతి సావిత్రి అనుగాగలవారు హైందవ స్త్రీ రూపములని నిరూపించిరి. నేటి మనయువకులు వారి ప్రతిబింబములుగ జూచుకొనుటకు యొప్పుకొనక తప్పదగదా? ఇక నాజూకైన యువతులు విద్యావిహీనులై యుండిరి స్వాతంత్ర్యము లేక కృశించిపోయిరా? వారి చరిత్రలకు రెండవమైన పేరయిన సంపాదించుకొనుడు. సీతామతల్లి ప్రచండ పాతివ్రత్యము చంద్రమతీదేవి మనోనిశ్చలత దమయంతి నిరుపమాన ప్రేమ సావిత్రి సత్యప్రభావము లెంచి యాగట్టినటుల చూచుకొనుడు వారి చరిత్రలను వ్యాకరణమునను నాటించుకొనుడు మీ సత్యమైన స్వాతంత్ర్యాంధ కట్టియ టంకములకు లంగరెత్త ఇక మీకు కలిగిన యిబ్బందులెక్కడ నున్నవి చూతము. ౧౦ శతాబ్దమునకు చెందినట్లు విదేశీయ సాంప్రదాయమునకూడ ప్రకటన తెచ్చుకొనిన గాని మనము కానేరనట్లుగా గొనబడవు మున్ను ఘోషా ద్ధతి పెద్దపాడుగ నున్నదంతయు ఈఘోషా యెట్లు కలిగినది మనకన్నను మేము తెలిసికొనవలసియున్నది పూర్వము హిందూదేశమునకు గలిగిన రాజాలుమదాంధకారము చేయుచున్నట్టి అమానుష కృత్యములకు లోనగుటచే వచ్చినబాధ యగు దీనిబారినుండి తప్పించుకొనుటకు మీ నైతిక గుణమే ఆధారము. నీతి మార్గము విడువక యెట్టి విద్యావంతులైన గావచ్చును దేహపరిశ్రమలచే యెట్టి ఆరోగ్యము నైన బడయవచ్చును. బుద్ధికుశలతచే యెట్టి రాజకీయము నైన సాగింపవచ్చును స్వాతంత్ర్య దీక్షచే జీవిత సంగ్రామమున పురుషుని వామపార్శ్వము నధిష్ఠించ వచ్చును కాని యెన్ని కలిగినను స్త్రీ శీలమును జారవిడువరాదు శీలమే స్త్రీకి భూషణమై యున్నది మన హైందవ మహాత్మాల అట్టి మతిని గరించియే చెడిట్టి మహా ప్రళయమునగూడ నిశ్చలముగ నిలచియున్నది. ఎంత దూరమును పోకేల యున్నదని నను యిరువురు సామాన్య స్త్రీలలో నొకతెవద్ద నొక్కడును అందరొక యూహ గలదనిన కింత అట్టివాని పనికిరాదే అనెను ఏ స్త్రీ స్వాతంత్ర్యోపన్యాసము జూచినను ఆ తల్లి అన్నమాటలైనవనే మనము పొందుదుము. స్త్రీలు స్వాతంత్ర్యమును బొంది మృతదిబ్బ్యాటి ప్రెసిడెంటులు కావచ్చును మంత్రి పదవంగీకరింపగలరు డిస్ట్రిక్టు బోర్డు లలంకరింపగలరు పురపాలక సంఘము పాలన వచ్చును మేజస్ట్రీటులుగ నుండగలరు కాంగ్రెసులకు పోవచ్చును ఎన్ని చెయగలిగినను చేయుచున్నను మానవతి అనునట్టి హైందవ స్త్రీ మనువరాదు తనను రాచకార్యోద్యోగములు నంగీకరించు విద్యాశేఖరుని భార్య చెల్లుచీటి విచ్చినారు ప్రవృత్తి పొలుపొంగుకుతే కన్న యుక్తి చేర్చుదా. అందరికంటె ముందున్నాము లేదని విసుగుకొనరాదు. ఇట్టివి యొకతెగ మానవులకు అనుగుణ్యముగ నుండవచ్చునేమో చెప్పజాలను. మిస్టరీస్ ఆఫ్ లండను అమెరికా విపరీతములు, ప్రాచ్య స్త్రీ పోలగు విచారింపుడు, హైందవ స్త్రీ కెంత వరకు నచ్చగలదో యోజింపుడు.

భారత పారిశ్రామిక వాణిజ్య మహాసభ

పంచమ వార్షిక సమావేశము

(29-12-27) మధ్యాహ్నము ఇబ్రాహిం రహిమతుల్లాగారి అధ్యక్షత క్రింద, మద్రాసు పచ్చయప్ప కళాశాలలో ఏసమావేశము జరిగెను.

స్వాగతోపన్యాసము

స్వాగత సంఘాధ్యక్షులగు సర్. ఎం. సి. టి. ముత్తయ్య శెట్టిగారు ప్రతినిధుల కాహ్వాన మొసంగుచు ఆర్థిక రాజకీయ సాంఘికాది సకల సమస్యలకు మూలాధారము వాణిజ్య పారిశ్రామిక మహాసభయే యనియు, భారత వాణిజ్యసంఘ సమష్టిసభయు, వాణిజ్య శాఖాధాయకులును వాణిజ్యాభివృద్ధికై యెంతటి పరిశ్రమ పడుచున్నారియు చెప్పుచు, ఇర్విను ప్రభువుగారు, మత కలహముల నడచుటకై చేయుచున్న కృషియందును కాంగ్రెసు సభా తీర్మానముల యందును తమ సంపూర్ణ సానుభూతిని గన్పఱచు చుంటిమనియు జెప్పిరి.

తరువాత వాణిజ్యాభి వృద్ధిని గురించియు, రాజా మార్గాభివృద్ధిని గురించియు, రైల్వే శాఖో ద్యోగములను గురించియు నిట్టి యభివృద్ధి మార్గములకెవరెవరు కృషి చేయుచున్నదియు వివరించుచు, చిన్నపరిమాణపు వాణిజ్యాభివృద్ధి యెట్లు జరుగుచున్నదియు ఖండాంతరముల నడిగచ్చు నేపారులవల్ల మనకు పోటీ తగులుచున్నదియు నౌకల వ్యాపారము మన మభివృద్ధి చేయువలయు ననియు మనకుపయుక్తము రాక పోకల సౌకర్యములు రైల్వే రేట్లను తగ్గించుట, భారత వాణిజ్య నౌకను వృద్ధిపొందించుట మొదలగు ననేక భారత వాణిజ్య వ్యాపారాభి వృద్ధికర విషయిక తీర్మానములను ప్రకటించెను ఈ సమావేశములో చర్చింపవలసిన విషయములు ముఖ్యముగా రిజర్వుబ్యాంకు బిల్లు చర్చనీయాంశము, అర్థికాభివృద్ధికిని, వాణిజ్య వ్యాపారాభి వృద్ధికిని రెండింటికి సంబంధముండవలసిన యవసరము అని నుడివిరి.

అధ్యక్షోపన్యాసము

తరువాత యధ్యక్షులగు ఇబ్రహిం రహిమతుల్లాగారుపన్యసించుచు, రాజకీయాధి కారమంతయు బ్రిటిషువారి యధీనమందుండుటచే వారికి వాణిజ్యాభివృద్ధి సౌకర్యము లన్నియు కరతలామలకములైనవి. మనకట్టి స్వాతంత్ర్యము లేకపోవుటయే మనకు వాణిజ్యాభివృద్ధికిని, అర్థికాభివృద్ధికిని తీరని యాటంకములు గలుగుచున్నవి కాని బ్రిటిషువారు మన యార్థిక సమస్యలన్నింటియెడల సమరస భావముచూపి తోడ్పడినచో నున్నందువారికిని మనకును గూడ లాభసదృశమై యుండును 1915-16 సం॥ ములలో మన దేశము అపారమైన యుద్ధ సామగ్రి పన్నులను చెల్లించియున్నారు.

ఇంతియేగాక 1858 సం॥ రములో ఈస్టిండియా కంపెనీవారివలన భారత దేశములో స్వేచ్ఛా వ్యాపారాధికార మొసంగబడినదాది మనదేశ మంతటిని బీదతనము గావించుచు, ననేక యాంత్రిక చిక్కులను గలుగజేయుచున్నారు. ఇండియా ప్రభుత్వము వారెన్నిసారులు రిజర్వుబ్యాంకు స్థాపన విషయములో తంతివార్తలను పంపినను వారు బుట్టదాఖలా చేసిరి. వాస్తవమేమన, బ్రిటిషు దేశమందలి పారిశ్రామికులును, కోటీశ్వరులును కోరినట్లుగా వారి యిచ్ఛానుసారమున మనదేశ పరిపాలనము సాగింపబడుచున్నది. స్వేచ్ఛా వ్యాపార పద్ధతిని కొంతవఱకైనను సవరింపవలయునని చాల్డ్వెలుగారు ప్రయత్నించుచు సరికి, యిప్పుడే వారి పక్షమువారగు కన్సర్వేటీవులను తమాతమాలు మొదలైనవి ఈ రీతున మన దేశమునుండి, పరిపాలనా విషయము లన్నింటిలోను, అమిత ధనమును తీసికొనుచున్నారు అట్టి పద్ధతివలన బ్రిటిషు వారికి తాత్కాలికమున లాభప్రదముగ గాముపించినను ముమ్ముందు అపార నష్టముల పాలయ్యెదరు అని చెప్పిరి.

భారత జపాను దేశముల సముద్ర వ్యాపారము

1915 సం॥ రము మొదలు 1925 సంవత్సరముల

వలన జపాను భారత దేశముల సముద్ర వాణిజ్య వ్యాపార మెంతెంత జరిగినదో యీ విషయముల నన్నిటిని సంఖ్యల వారీగా వివరించుచు 10 వీండ్లలో భారత దేశపు జనసంఖ్యలో కంటె సగముకు తక్కువ జనసంఖ్యగల జపాను దేశ మెట్లు సముద్ర వ్యాపారమందు భారత దేశములో పోటిచేయుచున్నదో గమనించి, జపాను దేశపు ప్రభుత్వము వారికి వలె మన యిండియా ప్రభుత్వము వారుగూడ సివిషయములో మనకు చేయూత నొసంగినచో నచిరకాలములోనే మన దేశమందు వాణిజ్యాభివృద్ధి కలుగగలదు.

భారత దేశ ప్రభుత్వము వారు [illegible] యనేక కమీషనుల నేర్పరిచిరి. కాని యిట్టు వేసి వేసి కమీషనుల విభజించుట వలన మన కెంత మాత్రము అభివృద్ధి కనకొశము గలుగదు.

మన దేశమున వ్యవసాయమే ఆదాయమునకు ముఖ్యసాధనమై యుండెను. పొలములలో నుండు పశువులను, గోవాదిక ములను అభివృద్ధి సంపదయున్నది. అవి ప్రజల సుఖయుక్తముగా లాగు నిరక్షించ బడవలెను. వ్యవసాయము, పరిశ్రమలు, రాకపోకలు, నాగరిక నాణెములు మొదలగు ఆర్థిక సమస్యలన్నియు నేక కాలమందు విచారింపబడి, అట్టి విచారణార్థ కొరకు భారతీయుల హస్తగతమై యుండవలయునని సూచించిరి.

రక్షణపద్ధతి

దేశీయ ప్రత్తి పరిశ్రమల రక్షణము చాల యసంతృప్తి కరముగ నున్నది. తొలుత టారిఫు బోర్డు వారు చాలగ విచారణజేసి యుక్కు పరిశ్రమకు 8 పండ్లవరకు రక్షణ నొసగిరి. కాని యది యెంతమాత్రము సంతోషకరము కాదని సారి మరల యేడేండ్ల వరకు నొసగిరి. గాని యది కూడ సంతృప్తికరముగ నున్నది. ప్రత్తి పరిశ్రమ విషయమున గూడ చాల యసంతృప్తికరముగు చేయాళ్ళే జరిగినదని చెప్పిరి.

పన్నులు—లెక్కుపద్ధతము

ఐరోపా యుద్ధానంతరము మన్ని ప్రాంతము లందును పన్నులు హెచ్చు అయినవి. అన్ని దేశముల వారును వాటిని తగ్గించు విధాన మెట్లాయని యాలోచించుచుండ మన ప్రభుత్వమువారు హెచ్చించు విధాన మెట్లాయని యాలోచింప గడంగిరి. ఇప్పటికే ప్రజలు ఆదాయమునకన్న పన్నులకకే మై ప్రోత్సహించు చుండె ప్రభుత్వము వారిట్లు పన్నులను విధించుట దుర్భరముగ నున్నది. అందుచేత ప్రభుత్వము వారు తమవ్యయమును తగ్గించుకొని సన్ని చక్క బరుచవని సూచించుచు నుడివిరి.

భారత జపాను దేశములలో ఆదాయము

కడపట అధ్యక్షులు భారత జపాను దేశముల యొక్క ఆదాయ వివరములను చెప్పుచు, 1926 సం॥ రపు దొరకిన మూలాల ప్రమాణిక ప్రకారముల్ల 40 వీండ్లలో జపాను దేశపు ఆదాయము 880 లక్షల పన్నుల నుండి 16,590 లక్షల వరకు పెంగినదనియు చెప్పుచు, పన్నుల విషయమున జపానులో 40 వీండ్లలోను పన్నులు 20 రెట్లువరకు పెరిగెననియు, భారత దేశమున 22 కోట్లకు పైబడి పెరిగెననియు, సంఖ్యల వారీగా వివరములు చెప్పుచు, సింత తక్కువ ఆదాయము భారత దేశమునకు కలుగుటకు మనదేశ పరాధీనత్వమే మూలమనియు వివరముగ నుడివిరి.

అఖిలభారత ఆర్యవైశ్య మహాసభ

వైశ్యకు లందు వాణిజ్యవిద్యాభివృద్ధి యగుట కుగాను వివిధ రాష్ట్రములయందు బ్యాంకులను కంపెనీలను నెలకొల్పియు ఇన్స్యూరన్సు కంపెనీలను నెలకొల్పియు సదరు వాణిజ్యమును అభివృద్ధి చేయవలెనని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

“తెలివిగలవారిని, విద్యయందాసక్తిగల వైశ్యవిద్యార్థులు వాణిజ్య పారిశ్రామిక విద్యను అభ్యసించుటకై అన్యదేశములకు పంపి వారలకు తగు ధనసహాయము చేయవలెననని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

మనదేశ భాషతోబాటు హిందీభాషయును మన బాల బాలికలకు బోధింపవలెననని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

చేతితోనే వడకబడి చేతితో నేయబడిన ఖద్దరు వస్త్రములను సదా ఉపయోగించవలెననని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

భారతదేశ ఆర్యవైశ్యులెల్లరు పౌరాణిక మతమును వదలి వేదమతమును అభ్యసించి ఆ మతమును ఉద్ధరించవలెననని ఈ సభవారు తీర్మానించుచున్నారు.

రజస్వలానంతర వివాహము చేయుటయు, అక్షతయోనులగు బాలికలకు పునర్వివాహము చేయుటయు, వధూవరులకు 10 సంవత్సరములకు పైబడిన వయోభేదము గలిగిన వివాహములను నిరసించుటయు, పరిశుల్క ప్రదానము అపుదల చేయుటయు, ఈసభ వారి ముఖ్యమైన సంస్కరణలని గమనించుచు వివిధ ప్రాంతముల వైశ్యుల సహపంక్తి భోజనమును, సంబంధ బాంధవ్యములను ప్రస్తుతము జరుపునట్లు అనుకూల పరిస్థితులు చేయవలయునని తీర్మానించుచున్నారు.

“గోరక్షణ అభివృద్ధి గావించుటకును, పాడ్య మొం[illegible] గోవధను బాపుటకు, ఇతర మతములను కోరుటకు ఈ సభవారు తీర్మానించుచున్నారు.”

తీర్మానములన్నియు ఆమోదింపబడిన తరువాత అగ్రాసనాధిపతిగారు అంత్యోపన్యాసమునం దిట్లు జెప్పిరి.

“సోదరులారా! ప్రాచీన సంస్కరణములు పూర్వమెట్లు సాధ్యమైనది చెప్పెదను. సంఘ సంస్కర్తలు మొదట అనేక కష్టములను బడుచురు. శంకరాచార్యులు, స్వామివివేకానంద మొదలగువారు మొదట పడరాని కష్టములు పడిరి. ఎప్పుడైనను సంఘమందు దురాచారములను పారద్రోలి సదిభము వ్యాపింపజేయుట చాల దుర్ఘటమైన పని అయినను, కష్టము లన్నింటికిని లోనై ధైర్యముతో వాటినన్నిటి భరించవలెను. శంకరాచార్యులు మహాత్మాను మొదలగు వారు దివకష్టములను దృష్టించుచు మహోన్నతి మతి గౌరవము నిలువబెట్టుటకు ప్రలపాముు కొన్ని ప్రతిజ్ఞలు చేయవలెను.

“ఈ సభయందున్న దురాచారములేవి, సదాచారములేవి అని ప్రతివారును విచారించి సదాచారములను చక్కగ నవలంబించి దురాచారములను పారద్రోలుటకు ప్రయత్నించవలెను. సాంప్రదాయములు మన మతమునకు సంబంధించినవి కావు, ఇవ్వుడు స్త్రీ[illegible]

[illegible] నే మా దేశమునందు గోవధయున్నది. గోవధను మతమూలమున విసర్జింపుడి [illegible] చేయు. ఇక ప్రాంతీయ ఆచారము [illegible] ప్రాంతములోనుండగు ఆచారములను పాటించుకు [illegible] మన మాల [illegible] గ్రహించిన భేదము లేదు.

ఈ సభయందు పూర్వమున్న కౌమార్య వదలకలు లేకలవా అని ఈ సభయందున్న ప్రతివారును రించవలెను. మీరు కర్తవ్యమని నమ్మిన విషయములు సర్వదా నిలుపుటకు ప్రయత్నించవలెను.

మితవాద మహాసభ

సర్ స్రుప్రూగారి అధ్యక్షతను బొంబాయిలో సమావేశము ముగుట

బొంబాయి, డిసంబరు 21 వ అఖిలభారత మితవాదుల మహాసభ పదియవ సమావేశము సర్ తేజ్ బహద్దరు స్ప్రూగారి అధ్యక్షతను సమావేశమయ్యె. ను ప్రేక్షకుల సంఖ్యయు ప్రతినిధుల సంఖ్యయు అధికముగ నుండెను. సర్ చిమనులాలు సెతల్వాడు గారి స్వాగతోపన్యాసముతోను సర్ తేజ్ బహద్దరు స్ప్రూగారి అధ్యక్షోపన్యాసముతోను మొదటిరోజు సభ ముగింపబడెను.

డిసంబరు 28 న మరల ప్రారంభమయ్యెను.

పిమ్మట సర్ శివస్వామి అయ్యరుగారు ఈ క్రిందితీర్మాన మును ప్రతిపాదించిరి:—“రాయలు కమీషను విచారణ ఏర్పాటులు, శాసన సభ సెలక్టు కమిటీల నియామకము మున్నగు విషయములను గురించి ప్రభుత్వము వారు గావించిన ప్రకటనను భారతీయులు అంగీకరింపజాలరు. తమ రాజ్యాంగ విధానము ఎట్లుండవలయునో నిర్ణయించు అధికారము భారతీయులకే యుండవలెను. ఈహక్కును రాయలు కమీషను నియామకమువల్ల బ్రిటిషు ప్రభుత్వమువారు అంగీకరింపలేదు. కావున రాయలు కమీషను విచారణ సందర్భమున శాసనసభలు ఏ విధముగ తోడ్పడవలెనో ఈ సభవారు తీర్మానించుచున్నారు. బహిష్కార కార్యక్రమము కొనసాగింప కార్యసంఘమువారు తగు ఏర్పాటులు గావింపవలెను.

తీర్మానము ఆమోదింపబడుట

తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

భారత రాజ్యాంగ విధానము

పిమ్మట రావుబహద్దరు కేలుగారి క్రిందితీర్మానము ప్రతిపాదించిరి:—ఇతర రాజకీయ పక్షములవారి సమావేశమందు ఉపసంఘములలో సమ్మతించిన భారత రాజ్యాంగ విధానమును తయారుచేసి మహాసభవారికి [illegible] ముగ నియమింపబడిరి. సర్ తేజ్ బహద్దరు [illegible] (అధ్యక్షులు) [illegible] స్వామి అయ్యరు సర్ [illegible] లు సెతల్వాడు [illegible] చింతామణిగారు సభ్యులు.

రావుబహద్దరు కృష్ణయ్యగారు తీర్మానమును బలపరచుచు కేవలము రాజకీయములను [illegible] టతో తమపని ముగియదనియు [illegible] ముగిపనిని నెరవేర్చవలెనని చెప్పిరి. ఈ తీర్మానము ఏకగ్రీవముగ ఆమోదింపబడెను.

వివిధ విషయములు

సరోజినీదేవి అమెరికా కాహ్వానింపబడిరి

మాతృభారతమ్మారి మేయోగారి [illegible] భారత మాత యను గ్రంథమువలన కలిగిన చెడుగును పోగొట్టుటకై సరోజిని దేవిని అమెరికా దేశీయులాహ్వానించిరి

సత్యమూర్తి గారి రాజీనామా

జాతీయ మహాసభా తీర్మానము ననుసరించి శ్రీ సత్యమూర్తిగారు [illegible] బిల్లు ఉపసంఘాధ్యక్షత పదవికి రాజీనామా నిచ్చిరి

అపారముగు ప్రాణనష్టము

రష్యా భాగమైన ఒక [illegible]లో మునుగుటవలన దానిలో నున్న ౩౦౦ జనులు ౫౦ విద్యార్థులుకూడ నీటిలో మునిగి మరణించిరని శ్రీ ప్రెస్సు వార్తలు తెలుపుచున్నవి.

సైమను కమిషను

సైమను కమిషను సభ్యులలో నొకరగు కర్నలు లేనుఫాక్సుగారిట్లు చెప్పుచున్నారు. కొందరను కొన్నట్లు సైమను కమిషను అంత సంతోషకరమైన పనిగాదు. వారెంతయో సాక్ష్యమును ప్రోగుచేయవలసి యున్నది. ఎంత శ్రమపడవలసి యున్నదియు తమ నివేదిక తగాదాంశములతో గూడియుండక తప్పదనిరి. పట్టుదలగల విషయములలో జాగ్రతగా పని చేయుచున్న దుదకు విషమించినను రాయలు కమిషను వారు విజయముతో [illegible] స్థాపించుటకు వచ్చుచున్నారను తలంపుతో ఇండియా బోవుట లేదనిరి. కావలసిన సాక్ష్యమునంతను ప్రోగుచేసి కొని పార్లమెంటునకు ఇండియాకు ఎక్కువ స్వపరిపాలనాధికారము నివ్వవలెననో, లేక ఉన్న దానిలో కొంతమార్పు గావించవలెననో సిఫార్సు జేసెదరట. రాయలు కమిషను [illegible] మీద భారతదేశ క్షేమము ఆధారపడి యున్నది.

కీ॥ శే॥ హకీం అజ్మలుఖానుగారు

[illegible] ఇండియానందు మహాత్ముడు [illegible] చున్నారు.

హిందూ మహమ్మదీయ విభేదములను పరిష్కరించు విషయమునే నెప్పుడును సాధారపడి యుంటినో అట్టి వ్యక్తిని గోల్పోయితిని. హకీంజీ చాల శాంతము నిదానమును కలిగియుండెను. మానవ స్వభావమున్న [illegible] విషయమున గల కర్తవ్యము చాల రకముల సరిగా నిరయు కలుగుచుండెను. [illegible] మన హిందూ మహమ్మదీయ ఐక్యతను మనము నెలకొల్పుటయే హకీంజీకి గొప్ప స్మారక చిహ్నమును నిర్మించుట యగును. ఎని సాధ్యమైనంత మట్టి స్మారక చిహ్నములను [illegible] తగ్గియుండవు. హకీంజీ జీవించి యున్నప్పుడు మనము తెలుసుకొన్నట్లుగా ఘోరమైన విషయముల [illegible] భగవదను గ్రహమును మనము గ్రహించ గలుగుదుము గాక. ఢిల్లీలో హకీంజీ యేర్పరచిన జాతీయ విశ్వవిద్యాలయమునకు ధన సహాయము చేయుటకు [illegible] ప్రాసిన వ్యాసము నెం. ౫ వ తేదీన [illegible] యంగిండియాలో ప్రకటించబడెను.

అ. భా. మహమ్మదీయ సమితి

కలకత్తా డిశంబరు ౩౦ — ముస్లిము లీగు కౌన్సిలు జిన్నాగారి అధ్యక్షత క్రింద సమావేశమయ్యెను. వివిధ రాష్ట్రముల [illegible] సభ్యులు సమావేశమునకు వచ్చియుండిరి. మహమ్మదు షాఫీగారు కలకత్తా సభకు అధ్యక్షులుగ [illegible] వారు అధ్యక్ష పదవిని విడిచి పెట్టినట్లు యుండెను. అలీ ఇమాముగారి సూచనపైన శ్రీ డిప్యూటి ప్రెసిడెంటగు మౌల్వీ మహమ్మదు యాకూబుగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. సభయొక్క వాయిదావేసి [illegible]లో కలకత్తా లాహోరు నగరముల మధ్య స్థలముగనున్న వేరునగరమున జరుపవలెనా యను దానిగూర్చి తీవ్రచర్చ జరిగెను. తీర్మానము అధిక సంఖ్యాకులచే ఓడింపబడెను. కౌన్సిలు సభ అంతట ముగిసెను. [illegible]లో ముస్లిము లీగు మహాసభ వెంటనే సమావేశమయ్యెను.

లీగు సమావేశము

అఖిలభారత ముస్లిములీగు ౨౦వ సమావేశము కలకత్తా టవును హాలులో నేటి సాయంకాలము సమావేశమయ్యెను. చాలమంది ప్రతినిధులు వచ్చియుండిరి. బిసెంటు, సరోజిని నాయుడు, [illegible] గారలు, గోస్వామి, ఎస్. ఎ, మిత్రా, [illegible] సర్కారు మున్నగు గౌరవ ప్రేక్షకులును మహమ్మదీయ నాయకులును వేదిక నలంకరించి యుండిరి. కౌన్సిలు [illegible] సర్ మహమ్మదు షాఫీగారి స్థానమున మహమ్మదు యాకూబుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినట్లు తెలిపిరి. సర్ అలీ ఇమాముగారు, మౌల్వీ అబ్దుల్ కలాముగారు, జిన్నాగారు మహమ్మదు షాఫీగారిని ప్రశంసించుచు మాట్లాడిరి. పిమ్మట యాకూబుగారు అధ్యక్షత వహించిరి. సభవారు ౧౦ నిముసములు ప్రార్థనకై లేచిరి. తిరిగి సమావేశమయిన పిదప ఆహ్వాన సంఘాధ్యక్షులగు ముజిబరు రహిమానుగారు స్వాగతోపన్యాసము జదివిరి

అధ్యక్షోపన్యాసము

"రెండు వారములనుండి సభ కలకత్తాలో జరుగవలెనా లాహోరులో జరుగవలెనా యని చర్చ జరుగుచున్నది. మొదట సభ లాహోరులో జరుపుటకు నిశ్చయించిరి. ఇది సక్రమముగ జరుపలేరు. అందు కలకత్తాలో సభ జరుపుటకు నిశ్చయింపబడెను. కాని మొదటి సభయందు జరిగిన రసాభాసము చూచి ఆత్మగౌరవముగల ఆగాఖానుగారు అధ్యక్షులుగుండ నంగీకరింప జాలకుండిరి.

"నేను నాయకుడను కాను. [illegible] సేవకుడనే. కావున ప్రభుత్వమువారు మనతో [illegible] (సహకారము) చేసినట్లే వారితో మనము [illegible] చేయవలెనని కోరుచున్నాము. సంఘమునకు మన సహాయము వారి కవసరమయినపుడు వారిసంఘమునకు సహాయము చేయవలెను. నా మతము ఒక [illegible] జ్ఞాపకమని బోధించుట లేదు. [illegible] చెప్పుచున్నారు

హిందూ మహమ్మదీయ సఖ్యతగూర్చి చెప్పుచు ఈ రెండు సంఘములవారు సమిష్టి కుటుంబముపలెనుండి [illegible] ఎందుకొనవలెనని అప్పుడే యుక్తమని [illegible] లేక కుక్కలవలె కొట్టుకొనుచు కొట్లాడుకొనవలెనో చెప్పవలెననిరి. మదరాసులో జరిగిన [illegible] మహమ్మదీయుల [illegible] మంచి కార్యకారముగ మన్ననను, [illegible] లీగుసభవారు [illegible] అంగీకరించి [illegible] ఫలితములో [illegible]. భారతీయులు నిజము స్వరాజ్యమును కోరుదురో హిందువులు మహమ్మదీయులు కలసి ఒక రాజ్యాంగ విధానమును సూచింపగా [illegible] అధికారులు సవాలు వేయుచున్నారు. దీనికి జవాబుగ మదరాసు ఒడంబడిక నాధారము చేసికొని, అవసరమగు మార్పులగల ఒక ఒడంబడికకు వచ్చినచో, హిందువులు మహమ్మదీయులు గూడనున్న ఒక ఉపసంఘము దాని కొనసాగించవలెను. వారు ఒక స్వరాజ్య విధానమును తయారు చేసినచో లీగు ప్రత్యేక సభగావించి ఆమోదింపవచ్చును. అని చెప్పి తమ సంఘమువారు ప్రత్యేకముగ నొక పత్రికను స్థాపించవలెననిరి. మదరాసులో ఒడంబడిక కుదుర్చుటకు కారకులయిన బిసెంటు సరోజినినాయుడు వంటివారు లీగుసభకువచ్చి సహాయపడినందున కృతజ్ఞత దెలిపిరి.

విషయ నిర్ణయ సభ

రాత్రి ౯—౩౦ గంటలకు విషయనిర్ణయసభ సమావేశమయి అబ్దుల్ కలాము ఆజాదు గారి అధ్యక్షతను బహిష్కార తీర్మానము గావించవలసినదని సర్ అలీ ఇమాముగారు ప్రతిపాదింపగా సైమను కమిషను బహిష్కార తీర్మానము ఆమోదింపబడెను.

బహిష్కార తీర్మానము ఆమోదింపబడుట

రాయలు కమిషను బహిష్కరింపవలెనను తీర్మానము ఓటునకు పెట్టగా నిరువురు మాత్రమే ప్రతికూలముగ సమ్మతుల నొసగిరి. జయజయధ్వానములు చెలరేగ తీర్మానము ఆమోదింపబడినట్లు అధ్యక్షుడు ప్రకటించెను.

తీర్మానము

ఇండియా రాజ్యాంగ విధానము యేర్పాటు చేయుటను గూర్చి కాంగ్రెసు నిర్వాహక కమిటీవారితోను యితర సంస్థలతోను కలసి ఆలోచించుటకు ఒక సంఘమును నియమింప లీగుసంఘమువారికి యీ సభవారు అధికార మిచ్చుచున్నారు. వారు తయారు చేయు రాజ్యాంగ విధానమునందు యీ క్రింద సూచింపబడినరీతి మహమ్మదీయ సంఘము హక్కులు సంరక్షింపవలెను. ఈ ఉపసంఘము మార్చి మాసములో ఢిల్లీలో జరుపు [illegible] కన్వెన్షను సభయందు గూడ పాల్గొనదగు.

అంతఃకరణ స్వాతంత్ర్యము గూర్చియు, మత శాసనముల గూర్చియు, గోవధ మసీదుల యెదుట వాద్యముల గూర్చియు మతాంతరీకరణముల గూర్చియు మదరాసు కాంగ్రెసులో ఆమోదింపబడిన ఒడంబడిక షరతులను తీర్మానమునందు లీగువారు చేర్చి ఆమోదించిరి.

తీర్మానము ఓటునకు పెట్టగా ఏకగ్రీవముగా నామోదింపబడెను. "అల్లాహో అక్బరు" అను కేకలు మిన్నుముట్టెను. నిబంధనలను మార్చుటకు ఒక ఉపసంఘము నియమించబడెను. సభ నాటికి ముగిసెను.

గోలకొండ పత్రిక
ప్రథమ సంవత్సర పుష్య శు॥ ౧౫
శనివారము

మితవాద మహాసభ

బర్కెన్ హెడ్ ప్రభువు రణభేరి, బ్రిటిషు వారియందు గుప్తముగ్నికను గలిగి, ప్రముత్తులై, మూలమూలల నుండి పొర్లు పనుచున్న రాజకీయ కక్షుల మేలో, లిపి నిర్లక్ష్య మొంచిన పాలను మొంచిన మీరే భారతుని నమ్మియున్న మితవాదులు సమితను, జాగరించుకొని లేచి, బ్రిటిషు వారిని వేడుట విశ్వ ద్రోహజనకమనియు, స్వయం సహాయమే భారత దేశ ముక్తికి మూల సాధనమనియు గ్రహించిరి.

బ్రిటిషు మంత్రులు భారతీయుల మత్రి ప్రాయుల గడగొనుచు, వారిని కొంత నలకైనను శాంతించుమను, మిత్రభావముతో ప్రవర్తించెదరని వీరు నమ్ముచుండిరి. భారత దేశము నెదుర్కొను ప్రచండ సమస్యలను బ్రిటిషు సచివులు భారతీయుల తోడ్పాటుతో పరిష్కరింప బ్రయత్నింతురని ఆశపడుచుండిరి. అందుచేతనే కష్టనష్టములను అన్నిటిని సహించి, సహకార స్థితినే నేటి వరకు అవలంబించిరి. కాని వారి యాశలన్నియు వట్టి పాలాయెను. వారి కోరికలన్నియు నిష్ఫలములాయెను. నామకార్థకై వేచియున్న వారికి తిరస్కారము లభించెను. చేసిన్న, తను దేశమును, యుండుటకైన శంకలేక యుపవాసమ పడిరి. ఇది సుస్పష్టము. ఎంత సహకార వాదులైనను దేశమునెడల వారికి గల బాధ్యతను గుర్తింపవలెను. ఎంత క్రమ పద్ధతి నవలంబించు వారైనను, ఆత్మ గౌరవమును విడువ రాదు.

తాము కట్టుచున్న గాలి మేడలని దెలిసికొని, కార్య రంగమున కుతికిరి. సైమను **కమిషను వట్టి బూటకమని నిర్ధారణ జేసిరి.** ౧౯౧౯ వ చట్టము ప్రకారము భారతీయుల స్వరాజ్యార్హతను నిర్ణయింప పార్లమెంటుకే యధికారము గలదు; భారతీయుల కమిషను నియోగించిన అన్యోన్య సాంఘిక స్పర్థలు వృద్ధిజెందును; శాసన సభల నుండి యెన్నుకొనబడిన కమిటీలకు మంచి యవకాశము గలదు, మున్నగు కుయుక్తులు అననుంజసములనియు, అవిశ్వాస నీయములనియు తేలపరచిరి. ఈ కమిషను నిర్మాణముచే బ్రిటిషువారు భారత దేశ స్వయం నిర్ణయాధికారమును నిరసించిరి. అందుచే నీ కమిషనుతో నెట్టి సంబంధము నలదని తీర్మానించిరి.

ఇంతియే కాదు. ఇంతవరకు, దేశీయులెల్లరు ప్రభుత్వముతో సహాయ నిరాకరణము జరుపుచున్న, మితవాదులు తదితర దేశీయ వాదులతో సహాయ నిరాకరణము సాగించుచుండిరి. దానివలన వారి ప్రతిష్ఠ లోపించెను. దేశీయ వాదులకు బలము తగ్గెను. బొంబాయి సమావేశములో వీ తప్పు సవరించిరి. మితవాదులు ఇతర పక్షముల వారితో గలసి స్వరాజ్య విధానమును సిద్ధము జేయవలెనని తీర్మానించిరి.

ఈ మార్గమవలంబించినందులకు మేము మితవాద నాయకుల అభినందించుచున్నాము. సైమను కమిషను బహిష్కార తీర్మానము వలన దేశ గౌరవము కాపాడుటలో మితవాదులితర పక్షములకు తీసిపోరని చూపిరి. స్వరాజ్య విధాన తీర్మానముచే, జాతీయ ఐకమత్యమునకు దారి దీసిరి.

ముస్లిము సమితి.

సర్ మహమ్మద్ షాఫీగారు కల్పించిన అవాంతరములన్నిటిని అధిగమించి ఈ సమితివారు ౩౦ వ డిశెంబరు నాడు సాయంకాలము కలకత్తాలో సమావేశమయిరి. ముస్లిం సమితిలో చీలిక యేర్పడుట యిదియే ప్రథమము కాదు. ౧౯౧౯లో బొంబాయిలో కూడ నిట్టి ముప్పు పొడసూపెను. కాని యిట్టి ముప్పులన్నియు తప్పించుకొని నానాటికి యభివృద్ధిజెంది, నిరంతరము దేశమునకై పాటుపడుచు పేరు ప్రతిష్ఠ గాంచునని మేము నమ్ముచున్నాము.

సాంఘికులలో కొంతమంది యెదురు తిరిగినంత మాత్రమున, సంశయించి వెనుకంజ వేయక, ధైర్యముతో ముందుకు సాగినందులకు సమితి వారిని మేము మభినందించుచున్నాము. సమితి సంఘీభావమునకు భేదము గల్గ ప్రయత్నములన్నియు విఫలమైన వెనుక స్వాభిమానముగల యే సంఘమును సమగ్రతములను ప్రతిపాదనకు సంఘ విభజనమే యవసరమైనచో, అందులకు వెనుదీయదు. సమితి సమావేశమును వాయిదా వేయుటకును, లేదా లాహోరులో జరిపి యుచ్చ సహకార వాదులచేతిలోని కీలుబొమ్మగ జేయ దలచిన ప్రయత్నములను ప్రతిఘటించి, కలకత్తా సమావేశమునకు జయమును నొసగిన మహమ్మదాలీ జిన్నా, డాక్టరు కిచ్లూ, సర్ అలీ ఇమామ్, మౌల్వి మహమ్మద్ యాకూబ్ మున్నగు మహాశయుల నభినందించుచున్నాము. సైమను కమిషను బహిష్కరింపవలెనని అధ్యక్షులగు మహమ్మదు యాకూబుగారు చూపిన కారణము ప్రబలముగను యుక్తముగను, సగౌరవముగను నున్నది. “సహాయ నిరాకరణ వాదిని గాను. సహకార వాదినే. కావున ప్రభుత్వము వారు మన సహకారము నభిలషించినచో వారితో మనము సహకారము సలుప వలెను. సైమను కమిషను సహకారము వారి కనవసరమనుచున్నది, వారి సంఘముయొక్క సహాయము మనకవసరము లేదు.”

సమితి బహిష్కార తీర్మానము ముస్లిము నాయకుల యొక్కయు, సాంఘికుల యొక్క నిశ్చితాభిప్రాయమని నమ్మవచ్చును. కట్టి తీర్మానము జేసి సమితివారు దేశీయుల కృతజ్ఞతకు పాత్రులైరి. చేతులు విధముగ తీర్మానించియున్నచో మద్రాసు ఒడంబడికకు హిందూ మహమ్మదీయ సఖ్యము కొరకు సలుపు తదితర ప్రయత్నములన్నియు వ్యర్థమై యుండును. ఈ తీర్మానము వలన స్వాతంత్ర్య సమరమున మహమ్మదీయులు వెనుకకు తగ్గరని చాటిరి. ఇందుకు సమితివారిని మేము ప్రశంసించుచున్నాము.

స్థానిక వృత్తాంతములు

[illegible] మహాసభ

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

తేదీలు	[illegible]	[illegible]
౬	[illegible]	[illegible]
౭	,,	[illegible] ,,
౮	,,	,, ,,
౧౬	[illegible]	[illegible] ,,
౧౭	,,	[illegible] ,,
౧౮	,,	[illegible] ,,
౧౯	[illegible]	[illegible] ,,
౨౦	,,	,,
	+	[illegible] ,,

జాతీయ మితవాదపక్ష మహాసభ

[illegible] అధ్యక్ష ఉపన్యాసము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

గ్రామ సమాచారములు

[illegible]

(విలేఖరి)

మెదకు

(స్వకీయ విలేఖరి)

కొల్చారము

[illegible]

[illegible]

[illegible]

కాంగ్రెసు [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

రెడ్డి యువజనసభ

(విలేఖరి)

[illegible]

[illegible]

మంథెని

(స్వకీయ విలేఖరి)

[illegible]

[illegible]

కృతజ్ఞత

[illegible]

అఖిలభారత సంఘ సంస్కరణసభ

[illegible] ౨౫ తేది [illegible] అఖిలభారత సంఘ సంస్కరణసభ [illegible] ప్రస్తావించబడెను.

సంస్కరణ పద్ధతులు

[illegible]

“... నేర్పగలవారు ...”

[illegible]

వివాహపూర్వ వయోనిర్ణయశాసనము

[illegible]

దేవదాసీ సమస్య

[illegible]

సంఘభేదములు

[illegible]

సమ్మేళన ...

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

భారత విద్యార్థి మహాసభ

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

అధ్యక్షోపన్యాసము

[illegible]

గ్రామాభివృద్ధి సంఘాభివృద్ధి

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

హిందూస్థానీ సేవాదళము

[illegible] వ సాంవత్సరిక సమావేశము

నాయకుల ఉపన్యాసములు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ప్రభుత్వావసరములు పూర్తి జేయును.

ప్రపంచము నందన్ని సంస్థలును డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును. తపాల శాఖ వారును ఆస్ట్రేలియా యందలి ఇతర ప్రభుత్వ శాఖలును ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.


బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారి యని వీరికే తేటపడును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మన్నికైనవియును, తక్కువ వ్యయమునకే వచ్చునవియు నని చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలిసికొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.

బొంబాయి సైకలు అండు మోటారు ఏజెన్సీ లిమిటెడ్.

౫_౨, ౫౩, జేమ్సుస్ట్రీటు,
సికింద్రాబాదు (దక్కను)

తెలిగ్రాం — మోటార్ స్టర్సు.
టెలిఫోను నం. ౨౧౩.



GROWTH

The growing public preference for Graham Brothers Trucks is strikingly told in the figures—

Year	Truck Sales	Gain
1921	1086	
1922	3401	213%
1923	6971	105%
1924	10791	55%
1925	24056	123%

The first nine months of 1926, with sales aggregating 29,336 trucks, show an increase of 78.4% over the corresponding period of 1925.

Progress—sound, swift, impressive.

Graham Brothers Trucks, with Dodge Brothers ¾-Ton Commercial Cars, meet 91% of all hauling requirements.

1-Ton Chassis 1½-Ton Chassis
2-Ton Chassis
Delivered

GRAHAM BROTHERS TRUCKS

Built by Truck Division of Dodge Brothers, Inc.
SOLD BY DODGE BROTHERS DEALERS EVERYWHERE

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్థసంవత్సరము ,, , ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౪

శ్రీయుత

STAMP

Printed and Published by K. Balakrishna Reddy at the Golconda Press, Troop Bazaar, Hyderabad Dn.